## సకాలంలో పి4 సర్వే పూర్తి చేస్తాం..

**- వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ కె.విజయానంద్‌కు వివరించిన జిల్లా కలెక్టరు**

**నంద్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లాలో పి4 సర్వేను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి మార్గదర్శకాలు జారీచేశామని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు వివరించారు. గురువారం ఎపి సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎపిపిఎస్‌సి, గ్రూపు-2 పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షలు, పి4సర్వే, ఎంఎస్ఎంఇ సర్వే తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాకలెక్టరు రాజకుమారి, డిఆర్ఓ రాము నాయక్, సిపిఓ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ పి4సర్వేపై గ్రామసచివాలయ వార్డు సిబ్బందికిసంపూర్ణ శిక్షణ ఇచ్చి పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్రప్రభుత్వ



ప్రధాన కార్యదర్శికి నివేదించారు. ఈ సర్వేలో మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను భాగస్వామ్యం చేసి సకాలంలో పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి రెండో తేదీలోగా పి4 సర్వే వివరాలపై సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించుకుని నివేదిక సమర్పిస్తామని కలెక్టరు నివేదించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో మార్చి 1నుంచి 20వ తేదీవరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం త్వరగా ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. పరీక్షల ప్రశ్నాపత్రం మెమోంటోను పోలీసులు తనిఖీలు చేసేలా చర్యలు తీసుకోవాలని డివిఈఓ సునితను కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి శ్రీధర్‌రెడ్డి, జిల్లాపరిషత్ డిప్యూటీ సిఇఓ సుబ్బారెడ్డి, భూగర్భ జలవనరులశాఖ డిడి రఘురాం, సంబంధిత శాఖల అధికారులు, తదతరులు పాల్గొన్నారు.

## బృంగివాహనంపై..
## శ్రీస్వామి అమ్మవార్లు..!

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి20, ప్రభాతవార్త**

మహాశివరాత్రిని పురస్కరించుకోని నవహ్నిక దీక్షతో పదకొండు రోజులపాటు నిర్వహించ బడుతున్న బ్రహ్మోత్సవాలు రెండవరోజున శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించ బడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్టానాలు, నిత్యహోమాలు, రుద్రహోమం, చండీహమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించ బడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రదోష కాలపూజలు, జపానుష్టానాలు, రుద్ర పారాయణలు హోమాలు జరిపించబడ్డాయి.

**భృంగి వాహనసేవ:** ఈ బ్రహ్మోత్సవాలల్లో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా గురువారంనాడు సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకారం మండపంలో భృంగివవాహనంపై వేంచెబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించ బడ్డాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం జరిగింది. గ్రామోత్సవంలో నాధస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ము కొయ్యనృత్యం, ముంభాయ్ డోల్ ధిష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కవిత, జాంజ్‌పథక్ (కర్ణాటక డోలు) కాళికానృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలుసేవ, గొరవనృత్యం, బుట్టబోమ్మలు, తప్పెటచిందు, బీరప్పడోలు, తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామోత్సవంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారి అజాద్, శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు దంపతులు, అర్చక స్వాములు, వేదపండింతులు, అదికారులు, భక్తులు తదితరులు పాల్గోన్నారు.





భారతీయ సంస్కృతిలో బంగారానికి విడదీయరాని బంధం ఉంది. ముఖ్యంగా మహిళలకు బంగారు నగలంటే మహామోజు..చిన్నపాటి ఆభరణమైన కోనుగోలు చేయని మహిళ ఉండదంటే అతిశయోక్తి కాదు. దేశ ప్రజల జీవితాలలో కీలకపాత్ర పోషిస్తున్న కనకం క్రమేపి దూరమవుతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎన్నడు లేని విధంగా గత రెండు సంవత్సరాలలు పసిడి ధరలు అమాంతం ఆకాశానికి చేరుకున్నాయి. బంగారం అంటేనే మధ్య తరగతి ఉలిక్కిపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. రోజురోజుకు పెరుగుతున్న కనకం ధరలతో పాటు నగల కోనుగోలులో వ్యాపారుల మోసాలకు అంతులేకుండ పోతోంది. ఎటువంటి లైసెన్సు లేకుండనే యదేచ్ఛగా నాణ్యత లేని బంగారు నగలను విక్రయిస్తూ అందినంత మేరకు దండుకుంటున్నారు. కంప్యూటర్ బిల్లులు ఇవ్వకుండ తెల్ల కాగితాలపై బిల్లులు రాసి ఇస్తున్నారంటే దోపిడి ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. కోనపోతే కోరివి..అమ్మబోతే అడవి అన్న రీతిలో మారిన బంగారంపై ప్రభాతవార్త కథనం.

## అయ్యా.. ఇదేమి దోపిడయ్యా..!

- ప్యాపిలిలో జోరుగా జీరో వ్యాపారం
- ప్రజలకు కనకం దూరమేనా..!
- అమాంతం పెరుగుతున్న ధరలు
- అంతులేని బంగారు వ్యాపారుల మోసాలు
- లైసెన్సు లేకుండనే యదేచ్ఛగా పసిడి అమ్మకాలు
- నాణ్యత మాట దేవుడెరుగు..కోనబోతే కోరివి.అమ్మబోతే అడవి
- కంప్యూటర్ బిల్లులు ఇవ్వరు..తెల్లకాగితంపై బిల్లు రాతలు
- వ్యాపారుల మోసాలపై అడ్డుకట్ట వేసేదెవ్వరు స్వామి



**ప్యాపిలి పిబ్రవరి20 ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ప్యాపిలి పట్టణంలో బంగారు అంగళ్లలో జీరో వ్యాపారం జోరుగా సాగుతోందని చెపుతున్నారు. అంగడి అంగడికి బంగారు ధర మారడం ప్యాపిలిలోనే కనిపిస్తోంది. వస్తువుల కోనుగోలు సమయంలో తరుగు, కూలీ అంటూ అధికంగా వసూలు చేస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు. మహిళలకు ఆభరణంగా ఉన్న బంగారు నగలను విక్రయించే వ్యాపారులు మాత్రం అనతికాలంలోనే కోటీశ్వర్లుగా మారడం వెనక అంతర్యమేమిటో పరమాత్మకే ఎరుక. బంగారు కోనుగోలు చేసినా, విక్రయించినా వ్యాపారులకే లాభమే కాని ప్రజలకు మాత్రం నష్టమే కలుగుతుందని ప్రజలు వాపోతున్నారు. ప్యాపిలిలోని బంగారు షాపులకు జిఎస్టీ వర్తించదా అనే అనుమానాలు కోనుగోలు దారులకు కలుగుతున్నాయి. ప్రజల నుండి అన్ని రకాల పన్నులు వేసి అమ్ముతున్న బంగారు వ్యాపారులు మాత్రం ప్రభుత్వానికి మాత్రం పన్నులు చెల్లించకుండ ఎగనామం పెడుతున్నారు. ఎటువంటి బిల్లులు లేకుండనే బంగారు ఆభరణాలను ఇతర ప్రాంతాల నుండి తీసుకుని వచ్చి వారు మాత్రం ప్రజల నుండి టాక్స్‌లను ముక్కుపిండి వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీనికి తోడు రోజురోజుకు పెరుగుతున్న కనకం ధరల వల్ల మధ్యతరగతి ప్రజలు నలిగిపోతున్నారు. పెళ్ళిళ్ళకు బంగారు కోనాలంటే దిక్కులు చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. బంగారం పేరు వింటేనే ఆడపిల్లల తల్లితండ్రులు హడలిపోతున్నారు. రెండు మూడు సంవత్సరాల క్రితం తులం బంగారు 40 వేల నుండి 50 రూపాయల మధ్య ఉంటే నేడు దాదాపు 90వేల రూపాయలకు బంగారం ధరలు చేరడం వల్ల మద్యతరగతి ప్రజలు కనకానికి దూరమయ్యే పరిస్థితులు స్పష్టం కనిపిస్తున్నాయి. మహిళలకు అలంకారంగా పరిగణించే బంగారం కుటుంబాలలో అత్యవసరాలకు పనికి వచ్చే సాధనంగా ప్రజలు పరిణిగిస్తారు. పసిడి ధరలపై ప్రభుత్వానికి నియంత్రణ లేక పోవడం వల్లనే పెరిగి పోతున్నాయని మేధావులు అభిప్రాయపడుతున్నారు. దీనికి తోడు గతంలో ఆభరణాలకు ఉపయోగపడే బంగారం నేడు షేర్ మార్కెట్‌లో పెట్టుబడి వస్తువుగా మారడం వల్ల పసిడి ధరలు...

● వివరాలు 2లో

## అమ్మో.. ముందే వేసవి..!

- ఎండలు మెండు.. ఉక్కపోత నిండు..
- చలి కాలంలో ఉష్ణం.. బేంబేలు పడుతున్న జనం..

**కోసిగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

ఫిబ్రవరి అంటేనే చలికి గజగజలాడే సమయం.. ముఖ్యంగా ఈ ఫిబ్రవరిలోనే వచ్చే శివరాత్రికి చలి శివ..శివ అంటూ వెళ్తుందని పెద్దల నానుడి.. కానీ ఫిబ్రవరిలో వచ్చే శివరాత్రి ఇంకా రానే లేదు..అప్పుడే భానుడి ప్రతాపం కనిపిస్తోంది.. గడిచిన రెండు, మూడు రోజుల నుండి జిల్లాలో పలు చోట్ల 36 డిగ్రీల నుంచి 38 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.. ఒక్కసారిగా మారిన వాతావరణంతో ప్రజలు బేంబేలు పడుతున్నారు.. అయితే ఈ సారి ఎండలు ముందే రానున్నాయని..గత ఏడాది కంటే కూడా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండనున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు.. వాతావరణ శాఖ ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసుకోమంటూ కొన్ని హెచ్చరికలను జారీ చేసింది.. ఈ ఏడాది ఎండలు బాబోయ్ అనేలా ఉంటాయని పేర్కొంటోంది.. ఎల్‌నినో ప్రభావంతో ఈ సంవత్సరం చలికాలం కూడా చాలా వేడిగా గడుస్తుంది.. చలి కాలం మొత్తం పూర్తి అవడానికి ఇంకా నెల రోజుల సమయం ఉన్నప్పటికీ వాతావరణం మాత్రం వేడి వేడిగా మారుతోంది..గత సంవత్సరంతో పోల్చితే ఈ చలికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది.. ఈ ఫిబ్రవరి చివరి నుంచి వేసవి కాలం మొదలు అవుతోందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.. కానీ మామూలుగా అయితే ఉగాది నుండి ఆమని మొదలు కానున్న సమయం తరువాత వేసవి కాలం మొదలు కావాల్సి ఉండగా ఈ సారి అందకు భిన్నంగా ఫిబ్రవరి నెలలోనే వేడి అధికం కావడంతో ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు..ముఖ్యంగా మార్చి నెల రెండో వారం నుండి వేసవి ప్రభావం మొదలు అవుతుంది.. కానీ ఈ సంవత్సరం నెల ముందు నుండే అంటే ఫిబ్రవరి రెండో వారం నుండే ఎండలు సుర్రు..సుర్రు మనడానికి రెడీ అవుతోందని వాతావరణం శాఖ తెలుపుతోంది. అయితే ఇందుకు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదం తప్పదని హెచ్చరిస్తున్నారు నిపుణులు..దీనంతటికీ కారణం వాతావరణలో ఏర్పడిన ఎల్‌నినో ప్రభావం అని అంటున్నారు.. దీని వల్ల భూతాపం ఎప్పటికప్పుడు పెరుగుతుందని అంటున్నారు.. అయితే ఈ వేసవిలో వడగాల్పుల ప్రభావం ఎక్కువగా చూపనుంది.. వేసవి మొత్తం మీద వేడి గాలులు కొన్నిసార్లు వడగాల్పులు పలు విధాలుగా చూపే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలుపుతోంది.. అయితే తగిన జాగ్రత్తలు తప్పనిసరి అని అంటున్నారు.. ఏది ఏమైన వేసవి కాలం ముందే వచ్చిందా అన్నట్లు ఎండలు మండుతున్నాయి.. కావున ప్రజలు ఎక్కువగా ఎండల్లో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది..



## పరీక్షలకు.. పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

**కర్నూలు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**

ఈ నెల 20 వ తేదీ నుండి మార్చి రెండవ తేదీ వరకు చేపడుతున్న పి4 సర్వే ను, పరీక్షల నిర్వహణను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. జిల్లాలో పి 4 సర్వే (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్) ద్వారా 20 శాతం అత్యంత పేదరికం కలిగిన వాళ్ళను గుర్తించడం జరుగుతోందని, మొదటి దశలో పి 4 సర్వే జరుగుతున్న జిల్లాల్లో కర్నూలు జిల్లా కూడా ఒకటని, ఈనెల 20వ తేదీ నుంచి మార్చి రెండవ తేదీ వరకు ఈ సర్వే నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.. జిల్లాలో 18వ తేదీన సిపిఓ జెడ్పి సీఈవో ఎంపీడీవోలు, డిఎల్‌డివోలకు ఈ అంశంపై శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు..19 వ తేదీన మండల స్థాయిలో గ్రామ,వార్డు సచివాలయం సిబ్బందికి కూడా శిక్షణ ఇచ్చామన్నారు..ఈ అంశంపై ఇప్పటికే ఎంపిడిఓ లు, గణాంక అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారుల ఆదేశించారు.. ఎంపీడీవోలు స్టాటిస్టికల్ అధికారులతో సమన్వయం చేసుకుని, సచివాలయ సిబ్బంది ద్వారా పి 4 సర్వేని పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన నిర్వహించే గ్రూప్2 పరీక్షల కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నుండి వచ్చిన ఆదేశాల మేరకు పరీక్షల నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పరీక్షలకు సంబంధించి సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వస్తే, వెంటనే ఖండించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అలాగే జిల్లాలో మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం కూడా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ రెండు రకాల పరీక్షల నిర్వహణకు ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.. వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ హిమ ప్రభాకర రాజు, ఆర్ ఐ ఓ గురవయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.




## బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**-తెదేపా నాయకుల దాడిలో గాయపడిన రామక్రిష్ణాపురం గ్రామ వైకాపా నాయకులు..**

**డోన్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త :**

క్రిష్ణగిరి మండలం రామక్రిష్ణాపురం గ్రామంలో బుధవారం తెదేపా నాయకులు జరిపిన దాడిలో వైఎస్సార్‌సీపి నాయకులు బోయ సుభాష్ గాయపడి డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి, క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్.కంగాటి వెంకట్రామిరెడ్డితో కలిసి గురువారం డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. గాయపడిన వైకాపా నాయకులు సుభాష్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆమెవెంట క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకట్రామిరెడ్డి, క్రిష్ణగిరి మండల వైకాపాకన్వీనర్ వెంకటరాముడు, పత్తికొండ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ కటారుకొండ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- ఎంపి బస్తిపాటి నాగరాజు పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్**

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే టీడీపీ, కూటమి ప్రభుత్వ ధ్యేయమని కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. గురువారం ఆలూరు పట్టణంలోని ఇబ్రహీమ్ కళ్యాణ మండపంలో నిర్వాహకులు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపి బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే రామాంజనేయులు, టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్‌మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ ప్రయత్నాలు చేస్తున్నరన్నారు. వెనుకబడిన ఆలూరు ప్రాంతంలో ఎందరో చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలులేక వలసలు వెలుతున్నరన్నారు. ఉద్యోగావకాశాలు రావాలన్నా ఇతర ప్రాంతాలకు వెళ్లలన్నారు. జాబ్‌మేళా ద్వారా 200 మంది నిరుద్యోగులకు వివిధ ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పించి నియామక పత్రాలు అందించారు. ఆలూరు అభివృద్ధి జరగాలంటే కూటమి నాయకులు అందరు కలిసిమెలిసి పనిచేయాలని పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. ఆలూరు, పత్తిపాడు నియోజకవర్గాలు నాకు రెండు కళ్లలాంటివన్నారు. మరోమారు జూన్‌లో ఈ జాబ్‌మేళా జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మారెప్ప, డీసీసీ అధ్యక్షులు మిక్కిలిమేని ప్రసాద్, ఏబీసీ చైర్మన్ క్రిష్ణప్ప, టీడీపీ నాయకులు రవిప్రసాద్‌రెడ్డి, గిరిమల్లేష్ గౌడ్, రామనాథ్ యాదవ్, ఆలూరు మండల కన్వీనర్ యాదవ్ అశోక్ యాదవ్, కొమ్ము రామాంజనేయులు, త్యాగరాజు, బీజేపీ ఇన్‌చార్జ్ వెంకటరాముడు, కర్ణాటక మాజీ డీజీపీ రవీంద్రనాథ్, చంద్ర, కన్నారావు, అలేఖ్య, వైద్యురాలు మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ఆరు పశుగ్రాసాల వాములు దగ్ధం

**- అగ్నిమాపక కేంద్రం రాకతో అదుపులో మంటలు**
**- లక్షల రూపాయలు నష్టం - కన్నెత్తిచూడని రెవిన్యూ అధికారులు**

**నందవరం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మిట్టసోమాపురం గ్రామంలో మధ్నాహ్నం 12 గంటల సమయం ఆరు పశుగ్రాసముల వాములను గుర్తుతెలియని దుండగులు తగలబెట్టారు. ఆసమయంలో అదే గ్రామానికి చెందిన రైతులు చూసి గట్టిగా కేకలు వేస్తు గ్రామంలోకి పరుగెత్తారు. గ్రామస్తులు 100కు కాల్ చేసి అగ్నిమాపక కేంద్రానికి తెలియజేస్తు అక్కడున్నటువంటి రైతులు కడప బకెట్లతో మంటలను అర్పడానికి ప్రయత్నించారు. అప్పటికే పూర్తిగాస్థాయిలో ఆరు పశుగ్రాసాలు మంటల్లో ఆహుతి కావడంతో ఆ మంట వేడికి ప్రజలు వెళ్లలేకపోయారు. హుటాహుటిన అగ్నిమాపక కేంద్రం అక్కడికి చేరుకొని ప్రజల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే బెస్త రామలింగడు 3 పశుగ్రాసాలు, అరెకంటి నాగరాజు 2 పశుగ్రాసాలు, పురుశోత్తమ్ 1 మొత్తం అగ్ని అహుతికి దగ్ధం అయింది. మంటలు సంబంవించిన సమయంలో నాలుగు ఎద్దులు, రెండు ఆవులు మంటల శాఖలకు తాళ్ళను తెంపుకొని అగ్ని అహుతి నుండి బయటపడ్డాయి. ఆరుపశుగ్రాసాలు దగ్ధం అవ్వడంతో రైతులు బోరుమని విలపిస్తు లక్షల రూపాయలు పెట్టి పశుగ్రాసం కొన్నామని గుర్తుతెలియని దుండగులు చేసిన నిర్వాహకానికి పశుగ్రాసం మొత్తం అగ్నికి అహుతి కావడంతో ప్రభుత్వ అధికారులే తమను అదుకోవాలని రైతులు తమ గోడును వినిపించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ అధికారులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఆగ్రామంలో అంతా జరుగుతున్నా రెవిన్యూ తహశీల్దార్ గ్రామ విఆర్వో, అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఎంత దౌర్జగ్యమైన పరిస్థితుల్లో అధికారులు ఉన్నారని ప్రజలు గుస గుసలాడుతున్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ నందవరం మండలంపై నిఘా ఉంచి నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న రెవిన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోని మంటల్లో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రజలు కోరారు.



## శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానం వారిచే.. పట్టువస్త్రాల సమర్పణ



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి20, ప్రభాతవార్త :**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానం ద్వారకా తిరుమల వారిచే గురువారంనాడు సాయంకాలం స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఆ దేవస్థానం ఈఓ కె.సత్యనారాయణమూర్తి ఈ పట్టు వస్త్రాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ పి.నటరాజారావు అర్చకులు బాను, వేదపండింతులు సోమేశ్వరశర్మ, వెంకటేవ్వరశర్మ, ఈ సమర్పణ కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రాదాయాన్ని అనుసరించి దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు, దేవస్థానం అధికారులు, అర్చకస్వాములు, వేదపండితులు, ద్వారాకా తిరుమల దేవస్థానం అధికారులకు, అర్చకస్వాములకు స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టు వస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం మేళాతాళాలతో సంప్రదాయబద్ధంగా స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించబడ్డాయి. ఈ సందర్భంగా ద్వారకా తిరుమల దేవస్థానం ఈఓ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని ప్రతి సంవత్సరము ద్వారకాతిరుమల దేవస్థానం తరుపున సంప్రదాయబద్ధంగా శ్రీస్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతుందని అన్నారు. బ్రహ్మోత్సవాలలో పట్టు వస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

## కొత్తూరులో దేవదాయ శాఖ ఎస్పీ దంపతుల పూజలు

**పాణ్యం, పిబ్రవరి20, ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఎస్ కొత్తరూ గ్రామంలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి గురువారం దేవాదాయ శాఖ జనరల్ అధికారి సూపర్డెంట్ సిగప్ప సతీష్ కుటుంబ సభ్యులతో గురువారం స్వామికి పూజలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు ఇచ్చి సన్మానించారు



# ఏపి మైనార్టిల సంక్షేమానికి పియంజేవికె కిందరూ 600కోట్లు ఇవ్వండి

**– కేంద్రమంత్రికి మంత్రి ఫరూక్ ప్రతిపాదన**
**: రూ 1000కోట్ల ప్రతిపాదనలలో 60 శాతము వాటా కేంద్రం ఇవ్వలని కోరిన మంత్రి**



**నంద్యాల, పిబ్రవరి 20,ప్రభాతవార్తప్రతినిధి**
అంధ్రప్రదేశ్‌లో మైనార్టిల సామాజిక అర్ధిక పరిస్థతులను మెరుగు పరచడానికి మైనార్టి ప్రజల జీవననాణ్యతను పెంపొంచడానికి ప్రదాన మంత్రి జన్‌వికాస్ కార్యక్రమం కింద(పియం.ఏవికె) రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అబివృద్దిపనుల ప్రతిపాదనలకు కేంద్రం వాటాకింద రూ 600కోట్లుఇవ్వాలని కోరుతూ కేంద్ర మైనార్టి మంత్రిత్వ శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రికిరణ్ రిజిజుకు రాష్ట్ర న్యాయశాఖ ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ గురువారం లేఖ వ్రాశారు. కేంద్రమంత్రికి రాసిన లేఖలోని ముఖ్యమైన అంశాలను ప్రస్థావిస్తూ మైనార్టిల సంక్షేమ కార్యక్రమాల అమలుల్లో అంధ్రప్రదేశ్ ఒక మార్గదర్శక రాష్ట్రంగాకేంద్ర నిదులను ఉపయోగించుకుంటున్నదని చెప్పారు. రాష్ట్ర మైనార్టిల ఫైనాన్సుకార్పరేషన్ రాష్ట్రంలోని వక్ఫ్ భూముల రక్షణ మరియు అబివృద్ది కోసం వక్ఫ్ బోర్డు వక్ఫ్ అస్తుల సర్వేమరియు డిజిటలైజేషప కోసం క్రైస్తవుల సంక్షేమం కోసం క్రైస్తవు మైనార్టి ఫైనాన్సు కార్పరేషన్ దూదేకుల ముస్లీం మైనార్టిల కకోసం దూదేకుల సమాఖ్యా ఉర్దూ బాషా అబివృద్ది కోసం ఉర్దూ అకాడమి మైనార్టిల విద్యాఅబివృద్ది కేవంద్రం మైనార్టిల కమీషన్ మరియు వక్ఫ్ ట్రిబునల్ వంటి జుడిషియల సంస్థల మైనార్టిల సంక్షేమం కోసం ప్రదాన మంత్రి 15పాయింట్ల కార్యక్రమాన్ని సమర్థవంతముగా అమలు చేయడములో కూడా ఏపి ముందు ఉన్నదని విషయాన్ని కేంకద్ర మంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. 2011జనాబా లెక్కల ప్రకారము ఏపిలోమైనార్టిల జనాబా దాదాపు43.46లక్షలు ఉందన్నారు. 2014-2019 అర్థిక సంవత్సరాల్లో కేంద్ర నిదులను సమర్థవంతముగా వినయోగించడము జరిగిందన్నారు. మైనార్టిల సంక్షేమానికి ఎడిఎ కట్టుబడి ఉందని మైనార్టిల సంక్షేమం కోసం మ్యానిఫెస్టో ప్రకారము ఇచ్చిన మామీలను నెరవేర్చేందుకు మైనార్టి సంక్షేమం కోసం పియంజేవికె కింద రూ1000కోట్లతో చేపట్టే అబివృద్ధి పనులకు సంబదించి డిటెయిల ప్రాజెక్టు రిపోర్టు(డిపిఅర్)లతో కూడిన ప్రతిపాదనలు కేంద్రం దృష్టికి తీసుకునివస్తున్నట్లు తెలిపారు, పియంజేవికె పథకము కోసం 2024-2025కు రూ208.24కోట్లు 2025-2026 బర్జెట్‌లో రాష్ట్ర వాటాగా రూ 250కోట్లు కేటాయించడము జరిగిందన్నారు కేంద్ర మంత్రికి రాని లేఖలో ఫరూక్ పేర్కొన్నారు. పియంజేవికె కింద 2025-2026లో మైనార్టి మంత్రిత్వ శాఖ అద్వర్యంలో కొత్త ప్రాజెక్టులపై దృష్టి సారించడము జరిగిందని ఇందులో బాగంగనే రూ 1000కట్లోతో కార్యాచరణ సిద్దం చేశామని కేంద్ర వాటాఇ కింద రూ 600కోట్లు ఇవ్వాలని మంత్రిలేఖలో పేర్కొన్నారు.

## ఇంగలదహాల్ స్కూల్ కాంప్లెక్స్‌ను యథావిధిగా కొనసాగించాలి: ఎంపీ

**: ఆలూరు టీడీపీ ఇంచార్జికు వినతి...**



**హోళగుంద, ఫిబ్రవరి, 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇంగలదహాళ గ్రామస్థులు, చుట్టు పక్కలో ఉన్న గ్రామస్తులు పెద్ద గోనెహాల్ ,ఎం.డి.హాళ్లి గ్రామ సర్పంచ్ లు పెద్దలు మరియు కెసిటీఆర్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆలూరులో నిర్వహించిన జాబ్ మేళకు వచ్చినటువంటి కర్నూలు ఎంపీ.బస్తిపాటి నాగరాజు,ఆలూరు టీడీపీ ఇంఛార్జి విరభద్రగౌడ్ గారికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఇంగలదహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హోళగుంద మండలంలోనే పురాతన పాఠశాలలో ఒకటి. 1964 నుండి కొనసాగుతున్న పాఠశాల ఇది.నాటి పాఠశాల ప్రారంభం నుండి స్కూల్ కాంప్లెక్స్ గా కొనసాగుతుంది.ఈ పాఠశాలకు 7.65 ఎకరాల ఆట స్థలం మరియు అన్ని వసతులతో 16 విశాలమైన గదులతో లైబ్రరీ,సైన్స్ ల్యాబ్ కూడా ఉంది. పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు మరియు ఉపాద్యేతర సిబ్బందిని కలిగిఉంది. అలాగే సక్రమైన రవాణా సౌకర్యం కూడా కలిగి ఉంది.ఇన్ని అర్హతలు ఉన్న కూడా గుర్తించక ఎటువంట ఆర్హత లేని ఎల్లార్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కాంప్లెక్స్ గా చేసి మా పాఠశాలను తొలగించడం అనేది అదికారుల పక్షపాతనికి నిదర్శం. కాబట్టి అన్ని విషయాలను పరిశీలించి విద్యాశాఖకు సంబంధించిన అధికారులతో చర్చించి మరల ఇంగలదహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కాంప్లెక్స్ గా కోనసాగించడానికి సహకరించాలని కోరారు స్పందించిన ఎంపీ,ఇంచార్జి వర్యులు కచ్చితంగా ఈ విషయం పై అధికారులతో చర్చించి పరిష్కరిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.హళ్లి సర్పంచ్ సుధాకర్ ఇంగలదహాల్ ఉప సర్పంచ్ మహన్తేష్ టీడీపీ నాయకులు హనుమంతు, చంద్ర,నాగరాజుయూత్ అసోసియేషన్ సభ్యులు మల్లికార్జున, మోహన్ పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ మైనార్టీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయండి

**హోళగుంద, ఫిబ్రవరి, 20, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీల కొరకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని,ముస్లిం స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు చర్యలు తీసుకోవాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి పంచలింగాల నాగరాజు కోరిన హోళగుంద ముస్లిం మైనారిటీ నాయకులు.. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బోర్డు బిల్లు కు మద్దతును ఉపసంహరించుకోవాలనిహుళగుంద ముస్లిం మైనార్టీ నాయకులు ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ సుభాన్, మోయిన్, అబ్దుల్ రహిమాన్, అల్తాఫ్, శాలి మహబూబ్ బాషా, సుబాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణి

**పాములపాడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** వేంపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రభుత్వ కంటి వైద్యాధికారి షేక్షావలి అద్దాలను పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ కలెక్టరు అదేశాల మేరకు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను పంపిణి చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు కళ్ళపై తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల సూచనలు చేశారు. ఎక్కువసేపు టివి చూడడం, ఎండలో తిరగడం చేయరాదన్నారు. రాత్రి సమయాల్లో సెల్‌ఫోన్లు ఎక్కువచూడడం తగ్గించుకోవాలన్నారు. ఆకుకూరలు, పోషకాహారాలు తీసుకున్నట్లయితే కంటికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు, హెల్త్ అసిస్టెంట్ రమణమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణోత్సవాలు

**గూడూరు,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** గూడూరు మండలం జులకల్ గ్రామంలో గురువారం మోడల్ స్కూల్‌ల్లో క్షయ వ్యాధి నివారణోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో క్షయ వ్యాధి నిపుణులు రామక్రిష్ణ మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలనపై ప్రజల్లో సరైన అవగాహన లేక పోవడంతో ఈ వ్యాధి బారిన పడిన రోగులు మృత్యువాతకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేస్తున్నారు. క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలన చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయన్నారు. ఈ వ్యాధి ముఖ్యంగా ఊపిరితత్తులపై ప్రభావం చూపుతుందన్నారు. మైకో బ్యాక్టీరియం ట్యుబర్‌కులోసిస్ అనే బ్యాక్టిరియ వల్ల క్షయ వ్యాధి వస్తుందన్నారు. ఈ వ్యాధి వచ్చిన తరువాత వాటి ప్రభావం మెదడు,మూత్రపిండాలు, వెన్నెముక,శీరీరంలోని ఇతర భాగాలల్లో కూడా ప్రభావం చూపుతుందన్నారు. ఈ వ్యాధి లక్షణాలు ఉన్న వారంతా తక్షణమే వైద్యశాలలకు రావాలని, వారికి రోగం నయం అయ్యేవరకు ప్రభుత్వమే ఉచితంగా మందులను అందజేస్తుందన్నారు. గతంలో ఈ వ్యాధి సోకిన వారంతా భయపడే వారని, నేటి యాంత్రికయుగంలో ఆ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు వైద్య రంగం కృషి చేస్తుందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ దిల్సాద్,క్షయ వ్యాధి నిర్మూలన అధికారులు మహేంద్ర,పర్యవేక్షకుడు ప్రదీప్,కూమ్యూనిటీ హెల్త్ ఆఫిసర్ స్వామిదేవి,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రేత అరెస్ట్ ..



**నందికొట్కూరుటౌన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**
పట్టణంలోని నీలిషికారీ కాలనీలో గురువారం నాటుసారా విక్రయిస్తున్న నీలిషికారి ప్రసాద్ అనే వ్యక్తిని అరెస్టు చేయడంతో పాటు అతని నుంచి ఐదు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు తెలిపారు. ఎక్సైజ్ ఉన్నతాధికారుల అదేశాల మేరకు నీలిషికారీ కాలనీలో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఎస్ఎండి జప్రుల్లా, హెడ్‌కానిస్టేబుల్స్ కుమారి, శంకర్‌నాయక్, కానిస్టేబుల్స్ రమిజాబి, శివన్న, సంధ్యారాణి పాల్గొన్నారన్నారు.

## మండలంలోని పి-4 సర్వే ప్రారంభం

**– సర్వేను పరిశీలించిన ఎంపీడిఓ**



**పాములపాడు (రూరల్), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం పి-4 సర్వే ప్రారంభించినట్లు ఎంపీడిఓ చంద్రశేఖర్ తెలిపారు. మద్దూరు, పెంచికలపల్లె, మిట్టకందాల గ్రామాల్లో ఆయన సర్వేను పరిశీలించారు. ఈసందరభ్ంగా ఆయన మాట్లాడుతూ సర్వేకు వచ్చిన అధికారులకు ప్రజలకు తమ వివరాలను అందించి సహకరించాలన్నారు. ఈసర్వే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగవని అభివృద్ధి కొరకు ఓ ప్రణాళిక కోసమే ప్రభుత వ్ం ఈ సర్వే నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహాలకు గురికాకుండా ప్రభుత్వ పథకాలు వర్తించవని సమాచారిని ్న దాచిపెట్టకుండా అధికారులకు పూర్తి సమాచారాని ఇవ్వాలన్నారు.

## డాక్టర్ ఎంపి మద్దిలేటిరెడ్డి పద్మశ్రీ ఇవ్వాలి

**– మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** ప్రముఖ సముద్ర శాస్త్రవేత్త డాక్టర్ ఎం.పి. మద్దిలేటిరెడ్డి సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి కోరారు. నంద్యాల జిల్లాలోని ఉయా ్యలవాడ మండలం సుద్దమల్ల గ్రామ వాస్తవ్యులు, సుప్రసిద్ద సముద్ర శాస్త్రవేత్త డాక్టర్ ఎం.పి. మద్దిలేటిరెడ్డి(90) ఇటీవల కన్నుముశారు. గురువారం కర్నూలు నగరంలో ఆయన పెద్దకర్మను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజారెడ్డి పాల్గొని డాక్టర్ ఎం.పి.మద్దిలేటిరెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అలాగే డాక్టర్ ఎం.పి.మద్దిలేటిరెడ్డితో తనకు ఎంతో సన్నిహిత సంబంధాలు, ఆత్మీయ అనుబంధం ఉందని బీసీ రాజారెడ్డి గుర్తు చేసుకున్నారు. డాక్టర్ ఎం.పి.మద్దిలేటిరెడ్డి ప్రపంచ వా ్యప్తంగా ఉన్న సముద్రాలను పరిశీలించి వాటి పై ఆరు పుస్తకాలను రచించారన్నారు. ఆయన రచించిన సముద్ర శాస్త్రాన్ని ప్రపంచంలోని అన్ని యూనివర్శిటీల్లో పాఠాలుగా బోధిస్తున్నరన్నారు. అదే విధంగా లండన్‌లోని లైబ్రేరిలో వర్స్ హు ఇజ్ హూ అనే పుస్తకంలో ఇండియా నుండి పేర్కొదగిన ముగ్గురు ప్రముఖులల్లో డాక్టర్ ఎం.పి.మద్దిలేటిరెడ్డి ఒకరన్నారు. కెనడాలో ఉన్న, ఆయన పుట్టిన నేల పై ఉన్న మమకారంతో భారతదేశానికి వచ్చిన ఎన్నో రకాల సేవలు అందించారన్నారు. కావునా కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలని బీసీ రాజారెడ్డి కోరారు.

## డీఎస్సీ నందు సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పించాలి

**గోనెగండ్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** వచ్చే డీఎస్సీలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పించాలని సీఆర్‌పీ ఉద్యోగుల సంఘం నాయకుడు పుల్లన్న కోరారు.గురువారం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ సమ గ్ర శిక్ష నందు వివిధ విభాగాల కింద సీఆర్ఎంటీ,ఎంఐఎస్,డీటీపీ.ఐఈఆర్‌టీ.పీఆర్‌టీ, మెసింజర్,ఆకౌంట్స్‌లలో 13 ఏళ్లుగా పనిచేస్తున్నమని ఆయితే గత ప్రభుత్వం కనీస వేతనం హెచ్‌ఆర్ పాలసీ ఎంటీఎస్ అమలు చేయక పోగా పని ఎక్కువ జీతం తక్కువ అన్న రీతిలో జరుగుతుందని ఆయన అన్నారు.వచ్చే డీఎస్సీ 2024 నందు ప్రాధాన్యత మార్కుల కింద గరిష్టంగా పది మార్కులు కేటాయిచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం ఉద్యోగ నియామాకాల్లో వెయిటేజ్ మార్కులు ఇవ్వలేదని వారు అన్నారు.కావున ఈ ప్రభుత్వం స్పందించి ప్రాధాన్యత మార్కులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు పాల్గొన్నారు.

## నేడు బీసీ కార్పోరేషన్ లబ్దిదారుల ఎంపిక

**గోనెగండ్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**
బీసీ కార్పోరేషన్ రుణాలు కోసం ధరఖాస్తున్న వారు శుక్రవారం ఉదయం ఎంపీడీవో సమావేశ భవనం నందు బ్యాంక్ మేనేజర్‌ల సమావేశంకు హజరు కావాలని ఎంపీడీవో మణిమంజరి కోరారు.గురువారం ఆమె మాట్లాడుతూ బీసీ కారో ్పరేషన్ రుణాల కోసం ధరఖాస్తు చేసుకున ్న వారు శుక్రవారం ఉదయం 10.30నిమిషాలకు హజరుకావాలని బ్యాంక్ వారు కార్పోరేషన్ వారు కేటాయించిన యూనిట్లకు లోబడి ఎంపిక జరుగుతుందన్నారు.సంబంధింత బ్యాంక్ మేనేజర్‌లు,మరియూ బీసీ కార్పోరేషన్ తరుపున నియమించిన ప్రతినిధి,హజరవుతున్నారని తెలిపారు.హజరవుతున్న ధరఖాస్తు దారులు తమ దగ్గర ఉన్న దృవీకరణ పత్రాలను తీసుకురావాలన్నారు.శుక్రవారం ఉదయం ఆంధ్రపగ్రతి గ్రామిణా బ్యాంక్,తెర్నెకల్‌కు సంబంధించిన బీ.అగ్రహరం,బైలుప్పల,గంజహళ్లి,గ్రామాల ధరఖాస్తుదారులు,కెనరా బ్యాంక్ పెద్దనేలటూరుకు సంబందించిన అలువాల,పెద్దనేలటూరు గ్రామస్థులు,కెనరా బ్యాంక్ వర్కూర్‌కు సంబందించిన ఎర్రబాడు,కున్నూరు,ఎస్.లింగందిన్నె,కెనరా బ్యాంక్ హెచ్.కైరవాడికి సంబంధించిన హెచ్.కైరవాడి,యాక్సిస్ బ్యాంక్ వేముగోడుకు సంబంధించిన తిప్పనూరు,వేముగోడు,గ్రామాలకు సంబంధించిన ధరఖాస్తు దారులు శుక్రవారం హజరుకావాలని కోరారు.అలాగే గోనెగండ్ల,ఎస్‌బీఐ బ్యాంక్‌కు సంబంధించిన గోనెగండ ్ల,ఐరన్‌బండ,కులుమాల,నెరుడుప్పల,పెద్దమరివీడు గ్రామాలకు చెందిన ధరఖాస్తు దారులు శనివారం హజరు కావాలని ఎంపీడీవో మణిమంజరి కోరారు.

## జ్వాల, ప్రహ్లాదవరదస్వాములకు ఘనంగా పూజలు

**–నాగులవరం చేరుకున్న నారసింహుని పార్వేట పల్లకి**



**రుద్రవరం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మండలపరిధిలోని టి.లింగందిన్నె గ్రామంలో జ్వాలా, ప్రహ్లాదవరదస్వాములకు భక్తులు గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు. అర్చకులు సంతానంస్వామి, మారన్‌శఠగోపం ఆధ్వర్యంలో భక్తులు పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. పారువేట ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో మస్తాబు చేసిన తెలుపులపై ఉత్సవమూర్తులు వాడవాడలా భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం రాత్రికి నాగులవరం గ్రామసమీపంలోనికి ఉత్సవమూర్తులు కొలువైన పల్లకి చేరుకోగానే గ్రామసర్పంచ్, గ్రామపెద్దలు, గ్రామప్రజలు, రెవెన్యూ సిబ్బంది మేళతాళాలతో పల్లకి వద్దకు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలోనికి స్వాగతం పలికారు. ఈ పార్వేట ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ ఎస్ఐ వరప్రసాద్, సిబ్బంది పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## ఇదేమి భోజనం..మీ ఇంట్లో ఇలాగే చేస్తారా..

**–మధ్యాహ్న భోజనంపై ఆగ్రహం వ్యక్తం చేసిన క్లస్టర్ హెచ్ఎం..**



**కోసిగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ప్రభుత్వం విద్యార్థులకు పోషకాలతో కూడిన భోజనం పెట్టాలని అన్ని రకాల చర్యలు తీసుకుంటుంటే ఇక్కడ ఇలా ఉందేమని, మీఇంట్లో ఇలాగే చేస్తారాఅంటూ క ్లస్టర్ హెచ్ఎం ఖలీల్ అహ్మద్ వంట ఏజెన్సీలపై ఆగ్రహం వ్యక్తం చేసారు..కోసిగి క్లస్టర్ ప్రధాన కేంద్రమైన బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎంఖలీల్‌అహ్మద్ తన పరిధిలోని హెచ్‌జి ప్రాథమిక పాఠశాలను అకస్మీకంగా తనిఖీ చేసారు..ముందుగా పాఠశాల రికార్డులను పరిశీలించారు.. అనంతరంపాఠశాల పరిసరాలను గమనించి అపరిశుభ్రత నెలకున్నందున వెంటనే తొలిగించాలన్నారు.. పాఠశాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనిపాఠశాల హెచ్ఎంకు సూచించారు.. ఈ నేపథ్యంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు..వండిన భోజనాన్ని పరీక్షించారు.. భోజనం సరిగా లేదనిసరిగా ఉడకలేదని, ఇదేమి భోజనం అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు.. ఇలా ఉంటే పిల్లలు ఎలా తింటారు అంటూ భోజనాన్ని రుచి చూసారు.. మీఇళ్లల్లో ఇలాగే చేసుకుంటారా అంటూ నిలదీసారు..పిల్లల హాజరుకు తగ్గట్టుగా భోజనం చేసారా అన్నారు.. పిల్లల హాజరు ఎక్కువగా కనిపిస్తోందని, కానీభోజనం మాత్రం పాత్రలలో తక్కువగా కనిపిస్తోందన్నారు..పిల్లలకు భోజనం తక్కువ కాకుండా చూసుకోవాలని లేనిచో వంట ఏజెన్సీలకు బిల్లులు రావనిహెచ్చరించారు..పాఠశాల హెచ్ఎం ఇలాంటిపై పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు.. ఏది ఏమైనా నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలనిక్లస్టర్ హెచ్ఎం ఖలీల్ అహ్మద్ సూచించారు..

## ఉపాధ్యాయ,ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి..

**దేవనకొండ,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**
మెగా డిఎస్‌సి నిర్వహించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు బి రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి 9నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు మెగా డిఎస్‌సి కాదు కదా మినీ డిఎస్సీ కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,ఉద్యోగాలను మెగా డిఎస్‌సి నిర్వహించి వెంటనే భర్తీ చేయాలన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలని అన్నారు. నేడు జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగులకు రూ.10వేలు నిరుద్యోగ బృతి ఇచ్చేలా బడ్జెట్ రూపకల్పన చేసి నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు శంకర్,నరేష్,నబీరసూల్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలుగు రాష్ట్రాల స్థాయి భజన పోటీలు

**దేవనకొండ,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**
మండల పరిధిలోని కరివేముల గ్రామంలో హజరత్ వన్నూరు స్వామి ఉరుసు సందర్భంగా నేడు తెలుగు రాష్ట్రాల భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు, గ్రామస్తులు,భజన బృందం తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.20వేలు గంజహళ్లి బడేసాహెబ్,రెండో బహుమతి రూ.18వేలు వాల్మీకి తలారి ఈరన్న,మూడో బహుమతి రూ.15వేలు జ్యోతిమూర్తి,నాల్గో బహుమతి రూ.12వేలు కరివేముల స్కూల్ ఫ్రెండ్స్ 7వ తరగతి,ఐదో బహుమతి రూ.10వేలు నాగలాపురం మద్దిలేటి,గూడూరు వీరేష్,ఆరో బహుమతి రూ.8వేలు యల్లబోయిన పెద్దరంగన్న,పాలకుర్తి వీరాంజనేయులు,ఏడో బహుమతి రూ.6వేలు అబ్బా వెంకటేశ్వర్లు,8వ బహుమతి రూ.5వేలు సి వెంకటేష్,9వ బహుమతి రూ.4వేలు బి వీరేష్,10వ బహుమతి రూ.3వేలు రాజ్‌కోట్ యూత్,11వ బహుమతి రూ.2వేలు టి భీమన్న,12వ బహుమతి రూ.1500లు కప్పట్రాళ్ల వన్నూరమ్మలు అందచేస్తున్నట్లు తెలియజేశారు.

## భైరవాణి కుంటలో సిసిరోడ్డు పనులు



**దేవనకొండ,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**
మండల పరిధిలోని నేలతలమర్రి మజారా గ్రామమైన భైరవాణి కుంట గ్రామంలో సిసిరోడ్డు పనులను టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులతో సిసిరోడ్డు వేస్తున్నట్లు తెలియజేశారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ ఉదయ్ కుమార్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి రుణాలు మంజూరు

**– ఎంపీడీఓ వరలక్ష్మి**

**హోలహర్వి, ఫిబ్రవరి20, ప్రభాతవార్త;** అర్హులైన లబ్ధిదారులకు బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేస్తామని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అభ్యర్థుల సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రాలు తదితర రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నిరుద్యోగుల జీవనోపాధి కోసం రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రుణాలు తీసుకున్న అభ్యర్థులు వివిధ వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. మండలంలోని 488 మంది బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు.

## చాపిరేవుల గ్రామంలో దళితుల శ్మశానవాటికకు స్థలాన్ని చూపండి

**– రహదారి లేక పొలాల గట్ల వెంట మృతదేహాలను తీసుకెలుతున్న వైనం**




**నంద్యాల టెక్కె, 20 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో దళిత హిందూ శ్మశానవాటికకు రహదారి లేకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ దళిత నాయకులు సుబ్బరాయుడు, ఎల్లయ్య, సుబ్బయ్యలు వాపోయారు. గతంలో శ్మశానవాటికకు రెండెకరాల స్థలం ఉండేదని నేడు ఆస్థలం 5సెంట్లకు కుదించుకుపోవడంతో భూస్థాపితం చేసేందుకు వెళ్లడానికి రహదారి లేక అవస్థలు పడుతున్నామని తెలిపారు. మృతిచెందిన వారిని భూస్థాపితం చేయడానికి పొలాల వెంట ఉన్న గట్ల వెంట తీసుకెళుతుండడంతో సంబంధిత పొలాల యజమానులు అడ్డుకుంటున్నారన్నారు. గ్రామానికి సమీపంలో ఉన్న ప్రభుత్వ బంజరుభూమిలో గత 40ఏళ్లుగా కాల్వ పక్కన ఉన్న రెండెకరాల స్థలంలో శ్మశానవాటికను ఏర్పాటు చేసుకుని మృతిచెందిన వారిని అక్కడే భూస్థాపితం చేసేవారమని తెలిపారు. రానురాను శ్మశాన స్థలం చుట్టూ ఉన్న పొలాల రైతులు ముందుకు జరుగుకుంటూ వెళ్లి ఆక్రమించుకోవడంతో రెండెకరాల భూమి ఐదు సెంట్లుగా మిగిలిందని దీంతో పొలాల రైతుల మృతదేహాలను పొలాల మీదుగా తీసుకెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇతర ప్రాంతాలలో శ్మశానవాటికను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని అలాగే ఈవిషయంపై కోర్టుకు వెళ్లామని స్థలం చూపాలని కోర్టు ఆదేశించడంతో అప ్పటి తహశీల్దారు 1.25ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అక్కడ శ్మశానవాటికను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇచ్చారని కాని ఆప్రాంత రైతులు తమ పొలాలకు డిమాండ్ తగ్గుతుందని శ్మశానవాటిక ఏర్పాటును అడ్డుకున్నారని తెలిపారు. తిరిగి కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసుకోగా గతంలో ఇక్కడ పనిచేసిన పంచాయతీ కార్యదర్శి పోలీసు బందోబస్తుతో శ్మశానవాటిక చుట్టూ కంచె వేయిస్తానని తెలిపారని కాని ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించాలని వైసీపీ ప్రభుత్వం హయాంలోను, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులకు, మంత్రి ఫరూక్‌కు విజ్ఞప్తి చేశామని పరిష్కారం చూపుతామని హామీ ఇస్తున్నారే గాని ఎలాంటి ఫలితం లేదన్నారు. తమను కేవలం ఓటు రాజకీయాల కోసమే ఉపయోగించుకుంటున్నారని న్యాయం చేయాలని కోరితే తప్పించుకు తిరుగుతున్నారన్నారు. గత నెలలో మృతిచెందిన దళితులను పొలాల గట్ల వెంట తీసుకెళ్లకుండా రైతులు అడ్డుకోవడంతో చుట్టూ తిరిగి వెళ్లి భూస్థాపితం చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా గ్రామంలో దళిత హిందూ శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని లేనిపక్షంలో త్వరలో పెద్దఎత్తున ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు తెలిపారు.

## శివభక్తులకు ఉచిత వైద్య శిభిరం

**ఆత్మకూరు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** శివరాత్రి పండుగను పురష్కరించుకోని పాదయాత్రగా వెళ్తే శివ భక్తుల కొరకు ఉచితంగా వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని బైర్లూటి వైద్యాధికారులు గోపాల్, పవన్‌కుమార్‌లు అన్నారు. గురువారం బైర్లూటి పరిధిలోని పెద్దనాగలూటి వద్ద వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24గంటలు వైద్య శిభిరం ద్వారా వైద్య చికిత్సలు అందిస్తామన్నారు. ఈ సదుపాయాన్ని భక్తులు వినియోగించుకోగలరని కోరారు. పెద్దనాగలూటిలో ఉన్న కొనెరును క్లోరినేషన్ ద్వారా తాగునీటిని శుభ్రపరిచిన్నట్లు తెలిపారు. ఆరోగ్య సంబందమైన ఏ సమస్యకైనా వైద్య శిభిరాలను వినియోగించుకోవలసినదిగా వైద్యాధికారులు తెలిపారు. ఈ వైద్య శిభిరంలో అహ్మద్‌బాషా, ప్రవీణ్, బాస్కర్, విశ్వనాద్, తదితరులు పాల్గోన్నారు.

## అక్రమ మద్యం, నాటుసారా నిర్మూలనే ధ్యేయం

**– ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ సైదుల్**



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త;** అక్రమ మద్యం, నాటుసారా నిర్మూలనే ధ్యేయంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ పనిచేస్తుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ సైదుల్ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నాటుసారా, అక్రమ సారా రవాణా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఇందులో రెవెన్యూ, పోలీసు, అటవీ, ఇతర శాఖల అధికారుల సహకారంతో మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి సర్పంచులు, గ్రామపెద్దలు, పట్టణ కౌన్సిలర్లు, స్వయం సహాయక బృందాలు, మహిళా పోలీసులందరి సహకారంతో ముందుకెళ్తామన్నారు. అక్రమ మద్యం సరఫరా, నాటుసారా తయారు చేసే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి, జిల్లా బహిష్కరణ చేస్తామన్నారు. ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తేలేదని హెచ్చరించారు. అన్నిశాఖల అధికారుల సమన్వయంతో అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్‌లు అన్నారు. గురువారం ఆలూరు జర్నలిస్ట్ కాలనీని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు ఉన్నవారందరికి, అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేస్తుందన్నారు. అయితే జర్నలిస్టులకు కేటాయించిన స్థలాల్లో పెద్ద రాతిగుండ్లు ఉన్నాయని దీంతో ఇళ్లు నిర్మించుకునేందుకు ఇబ్బందిగా ఉందని రాళ్లు తొలగించేందుకు సహకరించాలని ఏపీయుడబ్ల్యూజే జిల్లా నాయకులు సుంకన్న, స్వరూప్, శ్రీధర్, రాజేష్‌లు కోరగా వారు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అక్కడి రాళ్లను తొలగించేందుకు ప్రయత్నిస్తామని ఎంపి బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే రామాంజనేయులు, టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్‌లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే మండల ప్రెసిడెంట్ గోపాల్, రాంమోహన్, ఉసేన్, చిన్నా, రంగస్వామి, మునిస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం సక్రమంగా అందించాలి

**; ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి**



**హోలహర్వి, ఫిబ్రవరి20, ప్రభాతవార్త;** అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రమైన హోలహర్విలోని జిల్లా పరిషత్ పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు విజ్ఞానజ్యోతిపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారులకు, గర్భిణీలకు అందించే పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఆదేశించారు. పౌష్టికాహారం పంపిణీలో అక్రమాలకు పాల్పడితే సహించేదిలేదని హెచ్చరించారు. ముఖ్యంగా 0-6 సంవత్సరాల చిన్నారులకు ఆధార్ నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందన్నారు. చిన్నారులు ఆధార్‌కార్డు నమోదు చేసుకునేలా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవినీతి పై విచారణ చేయాలని.. చైర్ పర్సన్ లేఖ..!

: కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.
: కాంట్రాక్టర్‌కు సహకరిస్తున్న ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తప్పవా..!?


**ఆదోని ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో డీశిల్టేషన్ పనులు చేయకుండానే, టెండర్ కాకుండానే మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కుమ్మక్కైన కాంట్రాక్టర్ తో పాటు, కాంట్రాక్టర్లు సహకరిస్తున్న ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ శాంత గతవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణకు రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. డీసిల్టు పనుల కోసం ఎమ్మెల్యే పార్థసారథి రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.1.24 కోట్లు తీసుకురాగా నిధులపై కన్నేసి అక్రమ సంపాదన ధ్యేయంగా పెట్టుకున్న ఓ మున్సిపల్ కాంట్రాక్టర్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కుమ్మక్కయి పనులు చేయకుండా ఎలాగైనా బిల్లులు చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకొని అధికారులను తనకు అనుకూలంగా మార్చుకొని టెండర్ కానీ, పనులు చేయని బిల్లులు చేయాలంటూ మున్సిపల్ చైర్ పర్సన్ ను పలుమార్లు అడిగినట్లు తెలిసింది. పనులు చేయకుండా బిల్లులు చేసే ప్రసక్తే లేదని చైర్ పర్సన్ కరాకండిగా చెప్పడంతో పాటు అవినీతి అక్రమాలకు పాల్పడి ప్రభుత్వ సొమ్మును కాజేసేందుకు ప్రయత్నిస్తున్న కాంట్రాక్టర్ తో పాటు కాంట్రాక్టర్కు సహకరిస్తున్న మున్సిపల్ లోని ఓ డిఈ, సంబంధిత ఉన్నతాధికారిపై పూర్తిస్థాయిల విచారణ చేసి చర్యలు తీసుకోవాలని చైర్ పర్సన్ సీఎంకు రాసిన లేఖలో పలు అంశాలను పేర్కొన్నట్లు సమాచారం. బిల్లులు చేయాలంటూ




చైర్పర్సన్ పై పలు రకాలుగా ఒత్తిడి తీసుకొస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తప్పకుండా తీసుకోవాలని చైర్పర్సన్ లేఖలో పొందుపరిచినట్లు తెలిసింది. రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపిన ఫిర్యాదు మున్సిపల్ కమిషనర్ కృష్ణకు కూడా చేరినట్లు సమాచారం. మున్సిపల్ కార్యాలయంలో ఇంత తతంగం జరుగుతున్నప్పటికీ వైకాపా కౌన్సిలర్లు ఎందుకు మోనంగా ఉన్నారో లేక ఈ బిల్లులకు సంబంధించిన కమిషన్ రూపంలో వారికి ఏమైనా ముట్టింద అని ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ప్రతి చిన్న విషయాన్ని కౌన్సిల్లో గంటలు తరబడి మాట్లాడే వైకాపా కౌన్సిలర్లు ప్రజల సొమ్మును కాజేసేందుకు ప్రయత్నించిన కాంట్రాక్టర్ పై, సహకరిస్తున్న సంబంధిత అధికారులపై వైకాపా కౌన్సిలర్లు ఎందుకు మోనంగా ఉన్నారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి చైర్పర్సన్ కు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతోనే మున్సిపల్ కార్యాలయంలో అవినీతికి తావు లేకుండా పాలన చేస్తున్నారని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ చైర్పర్సన్ రిజిస్టర్ పోస్టు ద్వారా పంపిన ఫిర్యాదు పై రాష్ట్ర ప్రభుత్వం, ఆదోని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే. ప్రజల సొమ్మును కాజేసే అవినీతి కాంట్రాక్టర్లపై వారికి సహకరించే అధికారులపై చట్టపరమైన గట్టి చర్యలు తీసుకుంటే ఇంకోసారి ఎవ్వరు కూడా ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో నవోదయ 2.0

**కర్నూల్ హాస్పిటల్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** ఈరోజు కర్నూలు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల బంగారు పేట లో నాటు సారా పై ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . నవోదయం 2.0 లో భాగంగా ఒక ర్యాలీని నిర్వహించి నాటుసారా తయారు చేయడం వల్ల వచ్చు అనర్థాల గురించి వివరించి నాటు సారును పూర్తిగా నిర్మూలించాలని మానివేయాలని తెలపడం జరిగినది తదుపరి బంగారు పేట వాసులతో ర్యాలీ నిర్వహించడం జరిగినది అనంతరము అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొబిషన్ ఎక్సైజ్ కర్నూలు వారు మాట్లాడుతూ నిన్నటి దినము అనగా 19వ తేదీ ప్రభుత్వం వారు నిర్వహించ తలపెట్టిన నవోదయం కార్యక్రమం 2.0 దిగ్విజయంగా పూర్తి చేయాలని నాటు సారాను పూర్తిగా మానివేయాలని అందులకు ఉపాధి కార్యక్రమంలో పాలుపంచుకొనుటకు గవర్నమెంట్ కూడా కృషి చేయుచుందని తెలుపుతూ పూర్తిగా నాటు సారా నిర్మూలననే కార్యక్రమముగా వాటి యొక్క ధ్యేయంగా ఉంటుందని తెలుపుతూ ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని తెలియజేయడమైనది . ఈ కార్యక్రమంలో ఆర్ హనుమంతరావు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కర్నూలు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాజశేఖర్ గౌడ్ సిఐలు జయరాం నాయుడు,సుబాసిని ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ మరియు ఎస్సై రెహానా బేగం మరియు సిబ్బంది పాల్గొన్నారు




# గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో రైతు మృతి

**వెల్దుర్తి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త :**



వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కలుగోట్ల గ్రామ సరిహద్దులో బుధవారం రాత్రి రామళ్లకోట గ్రామానికి చెందిన రైతు చిన్న కొక్కెన్నగారి మద్దయ్య(38) నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో అక్కడికక్కడే మరణించిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు రైతు మద్దయ్య తాను పండించిన పొగాకును అమ్మేందుకు ఆటోలో వేసుకొని నన్నూరుకు పంపి వెనకాల తన మోటర్‌బైక్‌పై బయలుదేరాడు. అయితే అక్కడ పొగాకు అమ్మాక తిరిగి తన స్వగ్రామమైన రామళ్లకోటకు రాత్రి బైక్‌పై బయలుదేరాడు.అతను కలుగోట్ల గ్రామసమీపంలోకి రాగానే వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం అతని బైక్‌ను ఢీకొట్టి వెళ్లిపోయింది.దీంతో అతను ఎగిరిపడి తలకు,ముఖానికి తీవ్రరక్తగాయాలు అయ్యాయి.తీవ్రరక్తస్రావమై ఆ రైతు అక్కడికక్కడే మరణించాడు.అటుగా వస్తున్న వారు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వగా వారు వెల్దుర్తి పోలీసులకు తెలిపారు.మృతుని భార్య వెంకటేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెల్దుర్తి సిహెచ్‌సికి తరలించారు.అక్కడ పోస్టుమార్టం పూర్తయ్యాక గురువారం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.ఇతనికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.

# డిల్లీ లో పీఠంపై.. బిజేపి రేఖాగుప్తా

**- నంద్యాలలో ఆర్యవైశ్యుల సంబరాలు**



**నంద్యాల, పిబ్రవరి 20,ప్రభాతవార్తప్రతినిది**

డిల్లీ పీఠముపై బిజేపి పార్టి కూర్చోడము అందులో ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్యులకు చెందిన రేఖా గుప్తాకు ముఖ్యమంత్రిగా అవకాశము రావడముల నంద్యాల బిజేపి జిల్లా అధ్యక్షులు అబిరుచి మధు నేతృత్వంలో సంబరాలు జరుపుకుని మితాయిలు పంచుకున్నారు. చాలా కాలం తర్వాత బిజేపి పార్టి డిల్లీ పీఠము పై పాగా వేయడము జరిగింది. ఇటీవల జరిగిన సాదారన ఎన్నికల్లో బిజేపి పార్టి డిల్లీలో బారీ విజయం సాదించుకుంది. దీనికి తోడు మొదటి సారిగా యంయల్ఏగా విజయం సాదించిన రేఖాగుప్తాకు ముఖ్యమంత్రిగా అవకాశము అదిష్టాము కల్పించడము నంద్యాలల్లో ఆర్యవైశ్యుల సంబరాలు అకాశాన్ని అంటాయి. ముఖ్యంగా స్థానిక బిజేపి కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షని సారధ్యంలో ఈ సంబరాలు నిర్వహించా బాణా సంచా పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు అనంతరము అందరు కలిసి మిఠాయిలను పంచుకున్నారు.దానితో జిల్లా అధ్యక్షులు అబిరుచి మదు కార్యకర్తలకు స్వీట్లు తినిపించారు.

# ముళ్లపొదల్లో ముసలోడు మృతి..

**- రైల్వే ట్రాక్ వద్ద వృద్ధుడి మృతిపై పలు అనుమానాలు..**



**కోసిగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

కోసిగిలోని రైల్వే ట్రాక్ సమీపంలో ముళ్లపొదల్లో ముసలోడు మృతి చెందిన సంఘటన గ్రామంలో గుప్పున వ్యాపించింది.. ముళ్లపొదలలో వృద్ధుడి మృతిపైపలు అనుమా నాలు వ్యక్తం చేస్తున్నారు.. నాలుగు రోజుల క్రితం కోసిగిలో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరకు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారిలోఎవరైనా ఇలా మృతి చెందారా లేక ఏమైనా జరిగిందా అంటూ ప్రజలు గుసగుసలాడుతున్నారు..గురువారం సాయంత్రం కోసిగిలోని రైల్వే ట్రాక్ పరిధిలో523/28 మైలు రాయి వద్ద దాదాపు 65 ఏళ్ల వయసు కలిగిన వృద్ధుడు అనుమానస్పదంగా మృతి చెంది పడి ఉన్న సంఘటనను స్థానిక ప్రజలు చూసిపోలీసులకు సమాచారం అందించారు..కాగా ముళ్లపొదల్లో పడి ఉన్న వృద్ధుడి ఒంటిపై ఎలాంటి గాయాలు లేకపోవడంతో రైలుకు పడి ఉండదని ప్రజలుఅంటున్నారు.. ఒకవేళ మలవిసర్జనకు వచ్చి మృతి చెందాడా లేక ఏమైనా జరిగిందా అనే విషయాలపై పలువురు గుసగుసలాడుతున్నారు.. అయితే ఈవృద్ధుడి మృతికి కారణాలు ఏవైనా ఉన్నాయనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది..ఇక గ్రామస్తుల సమాచారం అందుకున్న కోసిగి పోలీసులు సంఘటన స్థలంకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు..వృద్ధుడు మృతి చెందిన ప్రాంతం పరిధి తమది కాదని, రైల్వేశాఖ వారిదేనని కోసిగి పోలీసులుభావించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు.. ముసలోడు మృతి చెందిన విషయంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. గత నాలుగురోజుల క్రితం కోసిగిలో జరిగిన జాతరకు ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇలా చనిపోయాడా లేక స్థానికుడేనా అనేది తేలియాల్సి ఉంది...జాతరకు వచ్చి చనిపోయాడని గ్రామంలో తెలియడంతో గ్రామస్తులు తండోప తండాలుగా తరలి వచ్చి ముళ్లపొదల్లో పడి ఉన్న ముసులోడి శవాన్ని చూసారు..

# యూరియా అవకతవకలపై అధికారులపై జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల మండిపాటు

**- ప్రశ్నలతో అధికారులకు చురకలు.. ఎమ్మెల్యే పార్థసారథి**




**కర్నూలు రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః** ఖరీఫ్, రబీ సీజన్‌లో రైతులకు అందించాల్సిన సబ్సిడీ విత్తనాలు, ఎరువులు రైతులకు అందించడంలో వ్యవసాయ అధికారులు వైఫల్యం చెందారని జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా రైతులకు యూరిగా కొరత మరియు బ్లాక్ మార్కెట్ అమ్మకం అరికట్టడంలో వ్యవసాయ అధికారులు వైఫల్యం చెందారని పత్రికల్లో యూరియాపై అనేక రకాలుగా కథనాలు వచ్చినప్పటికి వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆయన దుయ్యపట్టారు. రాబోయే సీజన్‌లో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వ్యవసాయ అధికారులను కోరారు. స్టాండింగ్ కమిటీలోని వివిధ విభాగాల అధికారులను ప్రశ్నలతో ఎమ్మెల్యే పార ్థసారధి చురకలు అంటించారు. ఆరోగ్యశ్రీ నిధులపై జరుగుతున్న కుంభకోణాలు అరికట్టెందుకు తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పార్థసారథి సూచించారు. ఆరోగ్యశ్రీ నిధులు సక్రమంగా ఉపయోగించుకునేందుకు కృషిచేయాలని ఆయన తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో తాగు సాగునీటి అవసరాల నిమిత్తం 6 టిఎంసిల నీటిని నిలువచేసుకోలేకపోవడం ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. జీడిపి కెపాసిటి 4.1 టిఎంసిల కెపాసిటి కాగ అందులో హంద్రీ నీవా నుండి ఇప్పటి వరకు కేవలం 0.4 టిఎంసిలు మాత్రమే నింపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి అధికారులను కోరారు. ఉమ్మడి జిల్లాలో కొత్తగా అంగన్‌వాడీ భవనాల మంజూరుపై ఎమ్మెల్యే పార్థసారధి అధికారులను అరాతీశారు. ఈసారి పదవతరగతిలో ఉత్తీర్ణతశాతం పెంచేందుకు కృషిచేస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ శ్యామ్యూల్ పాల్ తెలిపారు. కర్నూలులో క్యాన్సర్ ఆసుపత్రికి రూ.120 కోట్లు మంజూరు కాగ అందులో రూ.90 కోట్లు విడదుల చేశారని అధికారులు తెలిపారు. మార్చి 31లోపు క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వారు పేర్కొన్నారు. అనంతరం జడ్పీటిసి సభ్యులు అయా మండలాల్లో సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈసమావేశంలో జడ్పీవైస్ చైర్మన్‌లు బొజ్జమ్మ, పి దివ్య, జడ్పీ సిఈఓ జి నాసరరెడ్డి, డిప్యూటి సిఈఓ కె వెంకటసుబ్బారెడ్డి, వ్యవసాయ అధికారులు, ఆర్‌డబ్ల్యుయు ఎస్ఎస్ఈ నాగేశ్వర్‌రావు, పిఆర్ఎస్ఈ రామ చంద్రారెడ్డి, ఈఈ మద్దన్న, మత్స్యశాఖ జిల్లా అధికారి శ్యామల, జడ్పీటిసిలు ఎస్ ప్రసన్నకుమార్, రంగనాథ్ గౌడ్, షేక్ కరిమున్నీసా, కెవిఆర్ మహేశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, వి రామకృష్ణ, జి శివశంకర్‌రెడ్డి, జి పవిత్ర పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి వైపు.. కౌన్సిలర్ల చూపు..!?

: ఒప్పుకుంటారా వదిలేస్తారా అంటూ ఎదురుచూపులు
: వైసిపి నాయకుడి చేతిలో అవిశ్వాస తీర్మాన పత్రాలు
: తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమైన 20మంది కౌన్సిలర్లు?
: ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పిలుపు కోసం ఎదురు చూపులు



**ఆత్మకూరు, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు రోజురోజుకు మలుపు తిరుగుతున్నాయి. నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరు మున్సిపాలిటి చైర్మన్ పీఠంపై సొంత పార్టీలోనే భిన్నాభి శ్వారాలు వినిపిస్తున్నాయి. చైర్మన్ పీఠం తమకంటే తమకేనంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే కంటే ముందే సంతకాల సేకరణ, విందులు సమావేశాల వరకు వెళ్లిన ఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలసిందే. ఆత్మకూరు మున్సిపాలిటి చైర్మన్ పీఠంపై ఆసియా మారుఫ్ పదవి చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఆవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టేందుకు సొంత పార్టీ నేతలే నువ్వులూరుతున్నారు. మాజీ ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డితో చర్చించి ఇప్పటికే అవిశ్వాస తీర్మానాలపై సంతకాలు చేసిన కౌన్సిలర్లు మాజీ ఎంఎల్‌ఏ శిల్పా ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు. చైర్మన్ మారుఫ్ ఆసియా తండ్రి కోఆప్షన్ సభ్యుడు ఎంప రషీద్ వ్యవహారశైలిని వ్యతిరేకించిన 20మంది కౌన్సిలర్లు వారిని ఆ పదవి నుంచి దించి కొత్తవారికి చైర్మన్ పదవి అప్పగించాలని చూస్తున్నారు. చైర్మన్ పదవి అదిరోహించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా అవిశ్వాస తీర్మానానికి ఎలాంటి అడ్డంకులు లేకపోవడంతో 20మంది కౌన్సిలర్లు తాము సంతకాలు చేసిన అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని వైసిపి నాయకులు కోరుతున్నారు. మాజీ ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డిని ఇటివల అవిశ్వాస తీర్మాన సంతకాల నేపథ్యంలో కోఆప్షన్ సభ్యుడు ఎంప రషీద్, మున్సిపల్ చైర్మన్ మారుప్ ఆసియా మార్యదపూర్వకంగా కలసి అవిశ్వాస తీర్మానాన్ని ఎగరకొట్టేందుకు చర్చలు జరిపారని బయటికి పొకడంతో అగ్రహించిన కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ వైపు ఆసక్తి చూపుతున్నారని విశ్వసనీయమైన సమాచారం. ఏదిఏమైనా ప్రతిపక్ష వైసిపిలో రాజకీయ పరిణామాల నేపథ్యంలో సొంత పార్టీ నాయకుడు ఆవిశ్వాస తీర్మానానికి మొగ్గు చూపుతారా లేక చైర్మన్‌కు వంత పడతారా అని కౌన్సిలర్లు వేచి చూస్తున్నారు. చైర్మన్‌కు వంత పాడితే మూకుమ్మడిగా పార్టీకి రాజీనామ చేసి అధికార తెలుగుదేశం పార్టీలో చేరేందుకు కౌన్సిలర్లు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

# ప్రభుత్వం మారితే పట్టాలు లాక్కునే సంస్కృతి మాదికాదు

**– మాజీ ఎంఎల్‌ఏ శిల్పారవిచంద్ర కిషోర్‌రెడ్డి**

**నంద్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రభుత్వాలు మారితే పేదల పట్టాలు లాక్కునే సంస్కృతి తమకు లేదని మాజీ ఎంఎల్‌ఏ శిల్పారవి చంద్రకిషోర్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము ఎప్పుడు పేదలవైపేనని, అధికారం శాశ్వతం కాదని, పేదల ఇళ్లపట్టాలను లాక్కోవడం అనే కొత్త విధానానికి కూటమిప్రభుత్వ తెరలేపిందని శిల్పారవిచంద్ర కిషోర్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టరు జి.రాజకుమారి గణియా, జాయింటుకలెక్టరు విష్ణుచరణ్‌లను కలిసి నంద్యాల మండలం కానాల గ్రామంలో పేదలకు ఇచ్చిన ఇళ్లపట్టాలను కూటమి ప్రభుత్వ నేతలు లాక్కొనే ప్రయత్నంలో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నందున పేదలకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం జెసి విష్ణుచరణ్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలకు 1986లో ప్రస్తుతం మంత్రిగా ఉన్న ఫరూక్ ఎంఎల్‌ఏగా ఉన్న సమయంలో ఇళ్లపట్టాలు పంపిణీ చేసిన అంశాన్ని గుర్తు చేశారు. కానాల గ్రామంలో పలువురు పేదలు గూడులేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములు లేని సందర్భంలో రైతులను ఒప్పించి ప్రభుత్వం ద్వారా భూములను సేకరించి అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు అందజేసిన అంశాన్ని గుర్తు చేశారు. నేడు నాయకులు గ్రామంలో అర్హులైన పేదల ఇళ్లపట్టాలు లాక్కొనే ప్రయత్నం చేస్తూ భయాందోళనలకు గురిచేయడంతో పాటు డబ్బు డిమాండు చేస్తున్నారని ఆరోపించారు. కానాల ప్రాంతంలో స్థలాలకు అధిక డిమాండు ఉండటంతో



కూటమి నాయకులు పేదల స్థలాలపై కన్నేశారన్నారు. గూడులేని ప్రతి పేదవారి సొంతింటికలను సాకారం చేయాలన్న సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన వారికి జగనన్నకాలనీలను ఏర్పాటుచేసి ఇళ్లస్థలాలను పంపిణీ చేశారన్నారు. పార్టీలు, కులాలు, రాజకీయాలకు అతీతంగా వైకాపా ప్రభుత్వంలో పేదలకు ఇళ్లపట్టాలు అందించామని, వారికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమన్నారు. ప్రజల పక్షాన నిలబడతామని హామీ ఇచ్చారు. పేదల ఇళ్లపట్టాలను లాక్కొన్న నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జెసిని కోరారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు ప్రజల పక్షాన నిలిచి న్యాయం చేయాలని కోరారు. గత వైకాపా ప్రభుత్వంలో అధికార యంత్రాంగం సిక్స్ స్టెప్ వాల్యుడేషన్ ఆధారంగా అర్హులైన పేదలకు ఇళ్లపట్టాలను పంపిణీ చేసిందన్నారు. గ్రామంలో అర్హులైన పేదలు ఉండగా, ఇళ్లస్థలాల కొరతతో నాడు లాటరీ విధానంలో ఇళ్లపట్టాలు పంపిణీచేశామన్నారు. అధికారులు అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం మారిన వెంటనే పట్టాలు గుంజుకునే సంస్కృతి ఎప్పుడు లేదని, కొత్తది సృష్టించవద్దని సూచించారు. నిరంతరం ఒకే ప్రభుత్వం ఉండదని, అధికారం శాశ్వతం కాదన్నారు. అధికారులు సమస్యను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలని శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి కోరారు.

# గోస్పాడు మోడల్ స్కూలును అకస్మికంగా తనికి చేసిన కలెక్టరు

**నంద్యాల, పిబ్రవరి 20,ప్రభాతవార్తప్రతినిధి**



గోస్పాడు మండల కేంద్రంలోని ఏపి మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టరు జి.రాజకుమారి గురువారము అకస్మికంగా తనికీ చేశారు,.పాఠశాల పరిసర ప్రాంతాలు తరగతి గదులను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టరు సూచించారు.అర్ఓ ప్లాంటులో లీకేజి సమస్యలను గుర్తించిమరమ్మత్తులు చేయించాలని కలెక్టరు ప్రదానోపాధ్యాయులను అదేశించారు.పాఠశాలలోని గ్రందాలయాన్ని పరిశుభ్రంగా ఉంచడముతో పాటు పుస్తకాలు కుర్చీలు ఈగర్యకులు వంటి లైబ్రరీ సామాగ్రి తప్పఎటువంటి వస్తువులు ఉంచకూడదన్నారు.పాఠశాలలో ఇంకా మిగిలిపోయిన స్కూల్ బ్యాగులను పరిశీస్తూ పాఠశాలకు ఎన్ని సంచులు పంపిణీ ఇండెంటుచేయబడ్డాయి ఎన్ని సంచులు పంపిణీ చేయబడ్డాయి ఎన్ని సంచులు మిగలలి ఉన్నాయి సంచులు ఎందుకు ఎక్కువగా ఇండెంటు చేయబడ్డాయి వీటిపై సవివనముగా నివేదిక ఇవ్వాలని కలెక్టరు అదేశించారు. అటల టింకరింగ్ ల్యాబ్‌లో రైటింట ప్యాడ్ లేకుండా కుర్చీలను ఉపయోగించే విద్యార్థులతో పరీక్ష నిర్వహించే అంశంపై నివేదిక ఇవ్వాలన్నారు. పాఠశాలలోని ల్యాబ్ గదులన్నింటికి తాళాలే వేయకుండా వాటిని క్రమంగా తప్పకుండా వినియోగంలోకి తీసుకురావాలని కలెక ్టరు సూచించారు. పాఠశాలలోని వైద్యశాలతో పాటు మెట్ల పక్కన గుదలను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టరు అదేశించారు. పాఠశాల పరిసరాలు చెల్లాచెదురుగా వున్న ఐయఫ్‌పి బాక్స్‌లను శుభ్రంగా చేయడముతో పాటు అవరణను చక్కగా ఏంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ఏర్పాట్లను పరిశీలించిన దేవదాయశాఖ కార్యదర్శి



**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి20,ప్రభాతవార్త**

శ్రీగిరి క్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను గురువారంనాడు దేవదాయశాఖ కార్యదర్శి వాడరేపు వినయ్ చంద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వదర్శనం, శీఘ్ర,అతిశీఘ్రదర్శన క్యూలైన్లు,పాగాలంకరణ,కల్యాణోత్సవ,మొదలైన వాటిని పరిశీలించి బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారి అజాద్,శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావును అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భగా అయన మాట్లాడుతూ భక్తుల రద్దికి అనుగుణంగా తగినట్లుగా ఆయా ఏర్పాట్లు ఉండలన్నారు.క్యూలైన్ల నిర్వహాణ పూర్తి ప్రణాళికబద్దంగా ఉండలన్నారు.భక్తులకు మంచీనీరు,అల్పాహారం,బిస్కెట్లు,క్రమం తప్పకుండా అందిసు ్తండలన్నారు.క్యూకాంప్లేక్స్‌లో ప్రత్యేకంగా ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.క్షేత్రపరిదిలో పారిశుద్య,నిర్వహాణా పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. క్యూలైన్లలో తగినంత మేరకు లైటింగు ఏర్పాట్లు ఉండలన్నారు .క్షేత్రపరిదిలో అమసరమైన అన్ని చోట్ల కూడా సమాచారబోర్డులు, సూచికబోర్డులు అదిక సంఖ్యాలో ఉండలన్నారు.ఈ ఏర్పాట్లు పరిశీలనలో ఇంజనీరింగు అధికారులు,సంబందిత సిబ్బంది పాల్గోన్నారు.

# టిడిపి కార్యకర్త తనయుడి మృతికి ఎంఎల్ఏ సంతాపం

**చాగలమర్రి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని తోడేండ్లపల్లె గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త సంజీవరాయుడు కుమారుడు వంశీ కొద్దిరోజుల క్రితం మోటారుసైకిలుపై వెళ్తూ ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమా అఖిలప్రియ గురువారం తోడేండ్లపల్లె గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబీకులను ఓదార్చారు. భూమా కుటుంబం, టిడిపి ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తేవాలని కోరారు. సంతాపం తెలిపిన వారిలో న్యాయవాది నరసింహారెడ్డి,రాంమోహన్, రమణ, శ్రీనివాసరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

